ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం


జూలూరుపాడు: పాపకొల్లులో..

భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని గురువారం రజక సంఘాలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. ప్రపంచానికి తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమన్నారు. భూస్వాముల పెత్తందారీ విధానాలపై ఉద్యమించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్


టేకులపల్లి: బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో


చుంచుపల్లి: జెడ్పీలో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు


ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...


ఇల్లెందు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నివాళులర్పిస్తున్న చైర్మన్ డీవీ


జూలూరుపాడు: వినోభానగర్‌లో...


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..


కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో...


కొత్తగూడెంఅర్బన్: ఎస్పీ కార్యాలయంలో...


పాల్వంచ: నివాళులర్పిస్తున్న కొత్వాల శ్రీనివాసరావు

క్లుప్తంగా

‘శ్రీరాగా’ విద్యార్థుల ప్రతిభ


బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాగా విద్యార్థులు జిల్లా స్థాయి యువజనోత్సవంలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మూడు బహుమతులు గెలుచుకున్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం కళాశాల ఆవరణలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ సమావేశంలో కొత్తగూడెం, మధిర, మణుగూరు కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉద్యోగుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షుడిగా నాగముని నాయక్, ప్రిన్సిపాల్ మణుగూరు, సాంబయ్య, ప్రిన్సిపాల్ మధిర, గౌరవ సలహాదారు ఏ.దారసింగ్, అధ్యక్షుడు బి.కరుణకుమార్ ప్రిన్సిపాల్ కొత్తగూడెం, అసోషియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.కస్నా జీపీటీ కొత్తగూడెం, ఉపాధ్యక్షుడిగా గోర్ల ఉదయభాస్కర్ మైనింగ్ లెక్చరర్, సీహెచ్ రవికుమార్, కోశాధికారి శశాంక్‌లను ఎన్నుకున్నారు.

ఎగ్జిబిషన్‌కు ఆదరణ


పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, అధికారులు

కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వెస్ట్ టూ ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు మంచి ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు 50 మంది వారి ఇంటి వద్ద పాడి చెత్తతో తయారు చేసిన వివిధ రకాల ఆర్ట్‌లను తీసుకొచ్చి కార్యాలయంలోని ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఎగ్జిబిషన్‌ను కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు గాంధీ జయంతి రోజున బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని కమిషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక


ప్రభాకర్‌రావు

జూలూరుపాడు: పీఆర్‌టీయూ మండల నూతన కమిటీని గురువారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి ఆధ్వర్యంలో జూలూరుపాడులో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీహెచ్ ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి బి.ఉపేందర్‌రావు, అసోసియేట్ అధ్యక్షులుగా దేవేందర్, పుల్లారావు, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, శ్యామ్ సుందర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఉమ, కార్యదర్శిగా మధు, కోశాధికారిగా అంజిలను ఎన్నుకున్నారు.

సోలార్ కార్మికులను విధుల్లోకి తీసుకోండి


జీఎంకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సోలార్ ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌ఏ నబీ కోరారు. గురువారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్‌ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కిరణ్, సతీష్, గాంధీ, కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

‘రైతులను మోసం చేసిన ప్రభుత్వం’

జూలూరుపాడు: రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా ఇస్తామని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు విమర్శించారు. బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడు, పడమటనర్సాపురం, మాచినేనిపేటతండా, భేతాళపాడు, కరివారిగూడెం, కొమ్ముగూడెం, సురారం, పాపకొల్లు తదితర గ్రామాల్లో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వినోదరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు జూలూరుపాడు మండలానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయకపోతే బీజేపీ


మాట్లాడుతున్న వినోదరావు

ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చిలుకూరి రమేష్, నెల్లూరు కోటేశ్వరరావు, మాదినేని సతీష్ కుమార్, నున్నా రమేష్, సిరిపురపు ప్రసాద్, భూక్యా రమేష్, భూక్యా శ్రీను, ధరావత్ బాలకృష్ణ, నిమ్మటూరి రామారావు, భూక్యా రవి, పూరే వెంకటేశ్వర్లు, రాంబాబు, చరణ్, లక్ష్మయ్య, వాసు పాల్గొన్నారు.

ప్రశస్త యాప్‌తో దివ్యాంగ పిల్లల గుర్తింపు



ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న ఎంఈఓ స్వామి


జూలూరుపాడు: మాట్లాడుతున్న సైదులు, సతీష్

జూలూరుపాడు: ప్రశస్త యాప్‌తో దివ్యాంగ పిల్లలను పాఠశాలల వారీగా గుర్తిస్తున్నట్లు మండల రిసోర్స్ పర్సన్స్ ఆర్.సాంబశివరావు, జె.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం జూలూరుపాడు హైస్కూల్‌లో ప్రశస్త యాప్ ద్వారా దివ్యాంగ పిల్లలను పాఠశాలల వారీగా గుర్తించి ప్రతీ దివ్యాంగ పిల్లవాడిని యాడ్ చేసి స్క్రీనింగ్ చేశారు. అంతకముందు ప్రశస్త యాప్‌పై ట్రైనింగ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, ప్రశస్త యాప్ ట్రైనింగ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు సైదులు, సతీష్, ఎంఎన్ఓ. పి.సంజీవరావు, పాపకొల్లు హైస్కూల్ హెచ్‌ఎం ఎస్కే మీరా సాహెబ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైకల్యం కలిగిన విద్యార్థులను నిర్ధారించుకునేందుకే ప్రభుత్వం ప్రశస్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని ఎంఈఓ స్వామి తెలిపారు. మండలంలోని సుభాష్‌నగర్ పాఠశాలలో ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు గురువారం శిక్షణ శిబిరం నిర్వహించారు. మాట్లాడుతూ.. ప్రతీ ఉపాధ్యాయుడు తమ సెల్‌ఫోన్‌లోని ప్లేస్టోర్ నుంచి ప్రశస్త యాప్‌ను డౌన్‌లో చేసుకోవాలన్నారు. వైకల్యంతో ఉన్న విద్యార్థుల వివరాలను ఎటువంటి ధృవీకరణ పత్రం అవసరం లేకుండానే అప్‌లోడ్ చేయాలని సూచించారు.

లాభాలు వచ్చినా.. జీతాలు పెంచరా?


మాట్లాడుతున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థకు రూ.వేల కోట్ల లాభాలు వచ్చినా.. కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచరని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.బ్రహ్మచారి ప్రశ్నించారు. గురువారం కొత్తగూడెంలోని సెంట్రల్ వర్క్‌షాపు, బంగ్లోస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికుల ఆకలిబాధలు, ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కార్మికుల వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వారు చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు ఎన్నికల్లో గెలిచిన తరువాత విస్మరించారని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ లేకుండా ఉత్పత్తి జరిగిందా.. లాభాలు ఎలా వచ్చాయో యాజమాన్యం ఆలోచించాలన్నారు. కంపెనీ తెలిపిన నికర లాభాల్లోనే 33శాతం కార్మికులకు పంచాలని, అదే విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల సాధనకై ఈనెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరన్న, సంపత్, శ్రీనివాస్, నాగమణి, లక్ష్మి, నాగేంద్రబాబు, వెంకటేశ్, కిరణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల్లో ఆడిట్

ఇల్లెందురూరల్: మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వ్యయాలపై గురువారం ఆడిట్ ప్రారంభమైంది. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆడిటర్లు చక్రవర్తి, హుస్సేన్ పంచాయతీల వారీగా వివిధ పద్దుల కింద మంజూరైన నిధులు, ఇంటి పన్నుల వసూలు, ఆయా నిధులను ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన ఓచర్లను పరిశీలించారు.

చర్యలు తీసుకోండి..


మాట్లాడుతున్న స్వాతి

పాల్వంచ: తప్పుడు పత్రాలతో భూకబ్జాలకు పాల్పడుతూ ఇబ్బంది పెడుతున్న కేటీపీఎస్ ఆర్టిజన్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇందిరాకాలనీకి చెందిన బానోతు స్వాతి వాపోయారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. తాము 2023లో మసీద్ రోడ్‌లో స్థలం కొనుగోలు చేయగా హమాలీ కాలనీకి చెందిన ఆర్టిజన్ కార్మికుడు మా భూమిని కబ్జా చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

భగత్‌సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

జూలూరుపాడు: 28న భగత్‌సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ కోరారు. గురువారం జూలూరుపాడులో మాట్లాడుతూ.. భగత్‌సింగ్ జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో శివబాలాజీ, అనిల్‌కుమార్, సాయి తేజ, రామ్ చరణ్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న ఉద్యోగులు

జూలూరుపాడు: అన్నారుపాడు గ్రామానికి చెందిన బాదావత్ నవీన్ అనే యువకుడు పంట పొలానికి మందు పిచికారీ చేస్తూ తీవ్ర అస్వస్థతకు గురై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు గురువారం అన్నారుపాడుకు చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు నవీన్‌ను పరామర్శించి, రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.

హైవే ప్రతిపాదిత ప్రాంతం పరిశీలన

టేకులపల్లి: నేషనల్ హైవే 930పీ పై మళ్లీ ఆందోళన మొదలైంది. శుక్రవారం టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో నిర్వాసితుల అభ్యర్థన మేరకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్‌హెచ్ ఈఈ యుగంధర్, డీఈ శైలజలతో కలిసి గురువారం మండల కేంద్రంలోని నిర్వాసిత ప్రాంతాన్ని పరిశీలించారు. హైవే కారణంగా ఇళ్లు కోల్పోతున్నామని డిజైన్‌లో మార్పులు చేయాలని నిర్వాసితులు కోరారు. రోడ్డుకు ప్లాన్ డిజైన్ చేశారని, మార్పులు, చేర్పులు తమ పరిధిలో లేవని ఆర్‌ఓ పరిధిలో ఉంటాయని అధికారులు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైవే కోసం టేకులపల్లి నుంచి కేటీసీ మార్గంలో ఒకవైపు మాత్రమే అధికంగా మార్కింగ్ చేశారని దీనివల్ల సుమారు పదిమంది విలువైన నివాసాలు కోల్పోతున్నట్లు చెప్పారు. కేటీసీని దృష్టిలో పెట్టుకుని సెంటర్‌లో వైజంక్షన్ నిర్మాణం కోసం డిజైన్ చేయడం వల్ల ఎక్కువ ఆస్తి నష్టం వాటిల్లుతోందని, రెండు వైపులా సమానంగా భూమి తీసుకునేలా డిజైన్‌లో మార్పులు చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రభాను, ఎస్‌ఐ పోగుల సురేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రభుత్వ జూనియర్ కాలేజీ బాధ్యత నాదే..

టేకులపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధి బాధ్యత తనదేనని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు గురువారం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించారు. ప్రహరీ లేకపోవడం, తాగునీటి సమస్య, గదులు కుంగి, భవనానికి పగుళ్లు ఏర్పడి కనిపించాయి. విద్యుత్ సమస్య, ల్యాబ్‌లో పరికరాల కొరత, తదితర సమస్యలను ప్రిన్సిపాల్ సులోచనారాణి, అధ్యాపకులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే కాలేజీకి సంబంధించి అభివృద్ధి పనులకు ఎస్టిమేషన్ ఇవ్వాలని పీఏ రాజేష్‌ని ఆదేశించారు. కాలేజీలో సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎస్‌ఐ పోగుల సురేష్, కోరం సురేందర్, ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యా నాయక్, మంగీలాల్, మధురెడ్డి, పోశాలు, భద్రు, సర్దార్, సంజయ్ తదితరులు ఉన్నారు.

చెరువు ఆక్రమణలను అరికట్టాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: జూలూరుపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని విప్పజాల (ఎర్ర) కుంట చెరువు ఆక్రమణలను అరికట్టాలని కోరుతూ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కె.స్వాతిబిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు మండల అధ్యక్షుడు బుడిపూడి ప్రభాకర్ మాట్లాడుతూ... 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరవు శిఖాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడంతో కాలక్రమేణ చెరువు శిఖం కుచించకపోవడంతో నీటి సామర్థ్యం తగ్గడంతో ఆయకట్టు భూములకు సాగు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. జూలూరుపాడు ఎస్సీ హాస్టల్ నుంచి బయ్యారపు బోడు వరకు 40 అడుగుల వెడల్పు ఉన్న ఎర్ర చెరువు దారి కూడా ఆక్రమణకు గురైందన్నారు. విప్పజాల కుంట చెరువు ఆక్రమణలపై సర్వే చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లంగి తిరుపతి, పోతురాజు రామారావు, పణితి జగన్నాథం, బుడిపూడి ప్రతాప్, ఇల్లంగి సుందర్‌రావు, పణితి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గొడవలు వద్దు.. రాజీ ముద్దు

టేకులపల్లి: వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, కలిసుండాలనుకుంటే సత్వరమే సమసిపోతాయని... ఈ మేరకు ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 వరకు ఇల్లెందు కోర్టులో జరగనున్న మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి, బోడు ఎస్‌ఐలు పోగుల సురేష్, పాడిశెట్టి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలకు 8712682075, 8712682077 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శాఖాపరమైన చర్యలు తీసుకోండి..

ఇల్లెందు: సింగరేణిలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, సంస్థలో జరుగుతున్న అవినీతిపై సీబీఐ చేత విచారణ జరిపించాలని కోరుతూ బీఎంఎస్ ధర్నా నిర్వహించింది. గురువారం ఇల్లెందు జీఎం కార్యాలయం ఎదుట బీఎంఎస్ ఉపాధ్యక్షుడు నాయిని సైదులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎస్‌ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. సైదులు మాట్లాడుతూ.. సీఎంపీఎఫ్‌లో జరిగిన రూ.వెయ్యి కోట్ల అవినీతిపై సీబీఐచే విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

కార్మికుల రిటైర్మెంట్ పెన్షన్ పెంచాలని, సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఇన్‌కం ట్యాక్స్, రీయింబర్స్‌మెంట్ సింగరేణి యాజమాన్యం చెల్లించాలని, అన్ని ఏరియా ఆస్పత్రులను కార్పొరేట్ ఆస్పత్రులుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ, వై.నాగేశ్వరరావు, సుమంత్, సీహెచ్ వెంకటేశ్వర్లు, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.


సింగరేణి(కొత్తగూడెం): జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం పరిధిలోని జీఎం కార్యాలయం ఎదుట ఉద్యోగులు, కార్మికులు కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏరియా ఎస్‌ఓటూ జీఎం కోటిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు వందల అడుగుల లోతుల్లో ప్రకృతికి విరుద్ధంగా పనిచేసి, భవిష్యత్ అవసరాల కోసం సీఎంపీఎఫ్‌లో డబ్బులు దాచుకుంటే వాటిని జాగ్రత్త చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని, ఈ విషయంలో సీబీఐచే విచారణ చేపట్టాలని, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఎంపీఎఫ్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందర్, సింగారి శ్రీనివాస్, నాగేశ్వరరావు, బడే రమేష్, స్వప్న, అరవింద్, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నికరలాభం నుంచి వాటా ఇవ్వండి..


డైరెక్టర్(పా)కు వినతిపత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ 2023–24లో సాధించిన నికర లాభాలు రూ.4,701 కోట్లు. ఇందులో 33శాతం రూ.1,551 కోట్లు కార్మికులకు ఇవ్వాలని టీబీజీకేఎస్ నాయకులు గురువారం సింగరేణి ఇన్‌చార్జ్ డైరెక్టర్(పా) వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... లాభాల వాటాను కార్మికులకు ఇచ్చేందుకు యాజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల కష్టార్జితం కార్మికులకు పంచి, మిగిలిన వాటిని కంపెనీ విస్తరణకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, తుమ్మ శ్రీనివాస్, పసికర్ల కిరన్, రాసూరి శంకర్, బుర్గుల రవికుమార్, కాగితపు విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా లాభాల్లో వాటా ఇవ్వండి..

కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా సింగరేణి లాభాల్లో వాటా రూ.5 వేలు ఇవ్వాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్(పా) వెంకటేశ్వరరెడ్డి గురువారం ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి చరిత్రలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో వాటా ప్రకటన చేయడం సింగరేణిలో గుర్తించదగిన విషయమన్నారు. సింగరేణిలో విప్లవ కార్మిక సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు.. ప్రభుత్వం, సింగరేణి మీద ఒత్తిడి మేరకు ఈ ఫలితం వచ్చిందన్నారు. గత ప్రభుత్వం, గత చైర్మన్ మీద అనేక రకాల ఒత్తిడి తెచ్చినా పెడచెవిన పెట్టారని, అందుకే వారిని పక్కన పెట్టారని గుర్తుచేశారు. సింగరేణిలోని అన్ని డిపార్ట్‌మెంట్ల కార్మికులకు లాభాల వాటా అందేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ షావలీ, ఆర్.మధుసూదన్‌రెడ్డి, పెద్దబోయిన సతీష్, ఏదులాపురం గోపాలరావు పాల్గొన్నారు.

ఇల్లెందు: సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా అందజేయాలని మాస్‌లైన్ అనుబంధ ఇఫ్టూ సంఘం నేతలు కోరారు. గురువారం కొత్తగూడెంలో సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. లాభాల వాటా ప్రకటించటం హర్షణీయమని, అయితే అన్ని విభాగాలలో పనిచేసే కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా లాభాల వాటా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్‌రెడ్డి, సతీష్, గోపాలరావు ఉన్నారు.